

# సంధ్యాతారక

[‘సంధ్యాతారక’ హెన్రీవాడ్స్‌వర్త్ లాంగ్‌ఫెలో రచియించిన ‘సాంగ్ ఆఫ్ హయెవాతా’లో ఒక కథ, ఇది రెడ్ ఇండియన్లకు సంబంధించినది

‘సాంగ్ ఆఫ్ హయెవాతా’ పూర్తిగా త్వరలో బాలసాహితి పాఠకులకు అందచేయాలనుకుంటున్నాము ]

ఇది జరిగి ఎంతకాలమయిందో చెప్పలేం అప్పటికి ఆకాశం మనకింకా దగ్గరగా ఉండేది, దేవుళ్లతో మన పరిచయం యింకా తగ్గలేదు సరే! ఉత్తరదేశంలో ఒక గొప్ప వేటకాడు ఉండేవాడు అతనికి పదిమంది కూతుళ్లు అందరూ అందగత్తెలే, కాని చివరిఅమ్మాయిఒవీనీ, అందరికన్నా అందంగా ఉండేది అసలు ఒవీనీ ఎవరినీ లెక్క చేసేదికాదు, ఎక్కువ మాట్లాడేదికాదు ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ ఉండేది

ఒవీనీ అక్కయ్యలందరికీ మహాయోధులతో వివాహాలయ్యాయి ఒవీనీ మాత్రం తనకోసం వచ్చిన యువకులందరినీ నిరాకరించింది చివరకి ముసలివాడూ వికృతమైన ఆకారం కలవాడూ అయిన ఓసియోని పెళ్లిచేసుకుంది ఓసియో చాలా బీదవాడు ఎప్పుడూ ఉడత దగ్గినట్లు దగ్గుతూ ఉండేవాడు

కాని ఓసియోలో ‘సంధ్యాతారక’ అంశం ఉంది దాని వెలుగు అతనిహృదయంలో నిశ్చలంగా ప్రజ్వలించింది దాని అందం అతని ఆత్మలో ప్రతిబింబించింది ఆ నక్షత్రం అతని మాటల్లో ప్రతిధ్వనించింది

ఒవీనీ నిరాకరించిన వీరులంతా ఆమెని ఎక్కిరించేవారు విరగబడి నవ్వేవారు కాని ఒవీనీ, ‘మీ అందం నా కక్కర్లేదు మీ నగలూ, మీ

అలం కారాలూ నా కనవసరం మీరెంత ఎక్కిరించినా ఫర్వాలేదు ఓసియోతో హాయిగా ఉంటున్నాను' అనేది

ఒకరోజు సాయంత్రం అందరూ మరొక ఊరిలో జరగబోతున్న పెద్ద విందుకి బయులుదేరారు అక్కచెల్లెళ్ళు పదిమందీ, వారి భర్తలూ పయనమయ్యారు ఓసియో అందరితోబాటు నడవలేక వెనకబడ్డాడు ఓవీనీ అతని పక్కనే నడుస్తూ ఉంది మిగిలినవారందరూ సంతోషంగా మాట్లాడుకుంటూ ఉంటే వీరిద్దరూ మౌనంగానడుస్తూ ఉండిపోయారు

ఓసియో పశ్చిమాకాశంవైపు చూస్తూ ఉండేవాడు అప్పుడప్పుడూ, 'సంధ్యా తారక' నీ విధంగా ప్రాధేయపూర్వకంగా ప్రార్థించేవాడు 'ఆ! షోస్పైన్ వెమెషిన్, నోసా!' (తండ్రీనాపై దయచూపు,) అని

ఇది తక్కినవారికికూడా వినపడింది 'తండ్రిని ప్రార్థిస్తున్నాడు వినండి! ఈ ముసలివాడు కాలుజారి మెడ విరగ్గొట్టుకున్నా బావుంటుంది!' అన్నది అక్కచెల్లెళ్ళందరిలోనూ పెద్దమ్మాయి ఆమెమాటకు వారందరూ అడవి మారుమూలలు ప్రతిధ్వనించేట్లు విరగబడి నవ్వారు

ఇలా వెడుతూఉండగా వారి దారి కడ్డంగా ఒక పెద్ద చెట్టు పడిపోయి ఉంది పెద్దతుఫాను గాలి వేళ్లతోబాటు పెకలించి పారేసినట్లుంది అప్పటికే దాని మొదలు పుచ్చిపోయి మధ్య పెద్ద సొరంగం ఒకటి ఏర్పడిఉంది ఓసియో ఈ చెట్టును చూడగానే పెద్దపెట్టున కేక వేశాడు వెంటనే ఆ 'సొరంగం'లోకి దూకాడు అంతే! మొదట ఇవతలివైపు వికృతంగా కనిపించే వృద్ధుడు ప్రవేశించాడు అవతలివైపు బయటకివచ్చినవాడు అజానుబాహువైన ఒక బలమైనయువకుడు చాలా అందంగా ఉన్నాడు

ఓవీనీ అతని వెంట నడిచింది కాని పాపం! తను కూడా మారిపోయింది వృక్షస్కంధంలో నుంచి అవతలికి వచ్చేసరికి వృద్ధురా లయిపోయింది ముఖమంతా ముడతలుపడి, కృశించిపోయి నేరుగానుంచోలేక కర్రసహాయంతో మెల్లిమెల్లిగా నడుస్తూ వచ్చింది. ఇది చూసి ఆమె అక్కయ్యలూ, వారి భర్తలూ అడవి దద్దరిల్లేట్టు నవ్వారు ఓసియోమాత్రం



# సంధ్యాతారక

ఆమెను వదిలి వెళ్ళిపోలేదు చలికాలంలో ఆకులాగ ఎండిపోయిన ఆమెచేతిని తనచేతిలోకి తీసుకుని నెమ్మదిగా నడిపించుకొనిపోయాడు అల్లాగే విందు జరిగేచోటికి తీసుకువెళ్ళాడు

విందు ఒక పెద్ద విగ్‌వామ్ (గుడారం) లో ఏర్పాటు చేశారు ఓసియో ఎవరితోనూ మాట్లాడకుండా, తనముందున్న భక్ష్యాలను ముట్టుకోనైనా ముట్టుకోకుండా ఏదో ఆలోచిస్తూ కూర్చున్నాడు అప్పుడప్పుడు ఒవినీ వైపు చూసేవాడు తర్వాత మెరుస్తున్న ఆకాశాన్ని చూసేవాడు అకస్మాత్తుగా ఒక ఆకాశవాణి వినిపించింది పైన నక్షత్రాల నుంచి వచ్చిన ట్లనిపించింది నెమ్మదిగా, రహస్యంగా ఓసియో చెవులో ఎవరో ఊదినట్లు వినిపించింది, 'ప్రియమైన ఓసియో! నిన్ను పీడించిన దుష్టశక్తులు విరిగిపోయాయి! మాంత్రికుల మంత్రాలు నిన్నింకేమీ చెయ్యలేవు నాదగ్గిర కొచ్చేశేయ్! పైకి వచ్చేశేయ్!

'నీ ముందున్న ఆహారం స్వీకరించు అది నిన్ను మార్చేస్తుంది నీ ఎదుట ఉండే మట్టికుండలు వెండికుండలుగా మారిపోతాయి! కొయ్య కంచాలు రత్నాలు పొదిగినవైపోతాయి! నిప్పులలాగ వెలుగుతాయి!

'ఈ స్త్రీలు పక్షులుగా మారిపోతారు ఇక పైన వారికికూడా వీపువిరిగే చాకిరీచేసే అవసరం ఉండదు నక్షత్రాలకాంతిలో మెరిసిపోతారు సంధ్యాసమయంలోని ఆకాశం రంగులతో పూసినట్లు కనిపిస్తారు'

ఈ మాటలు ఓసియోకు మాత్రం వినిపించాయి మిగిలినవారిదేదో సంగీతమనుకున్నారు దూరంగా అడవిచీకట్లో పాడుకుంటున్న ఏదో పక్షి అనుకున్నారు అప్పుడు విందు జరుగుతున్న ఆవిగ్‌వామ్ అదరటం ప్రారంభించింది అదురుతూ చెట్లను దాటి ఆకాశంలోకి ఎగిరిపోయింది మట్టికుండలు వెండివైనాయి కొయ్యకంచాలు ఎర్రటి లక్కవైపోయాయి గుడారం నిర్మించటానికి వాడిన కర్రలు వెండికర్రలుగా మారి ధగధగ మెరిసాయి గుడారం కప్పుగా వాడిన ఎండు బెరడు తుమ్మెదరెక్కలలాగ స్నిగ్ధంగా మెరిసింది

ఓసియో చుట్టూ కలయజూశాడు ఒవినీ తొమ్మిదిమంది అక్కయ్యలూ, వారి భర్తలూ రకరకాల పక్షులుగా మారిపోయారు ఈ పక్షులలో కొన్ని కిచకిచ లాడుతున్నాయి కొన్ని పాటపాడుతున్నాయి, మరికొన్ని పింఛంవిప్పి నృత్యం చేస్తున్నాయి

ఒవినీమాత్రం వృద్ధురాలుగానే ఉండిపోయింది మాట్లాడకుండా తక్కినవారివంక చూస్తూ కూర్చుంది ఓసియో పైకొకసారి చూసి మళ్ళీ బాధగా అరిచాడు అంతే! ఒవినీ యవ్వనం తిరిగి వచ్చేసింది చింపిరిగుడ్డలు మాయమయ్యాయి చేతిలోని కర్ర ఒక వెండి ఈకగా మారింది 'విగ్‌వామ్' మళ్ళీ బాగా కంపించింది మేఘాలలోనుంచి దూసుకుపోయింది అలా దూసుకుపోయి చివరకు సంధ్యాతార మీద వాలింది!

ఓసియోతండ్రి వారిని ఆ సంధ్యాతారమీదికి ఆహ్వానించాడు ఆయనజుట్టు వెండిని పోలి ఉంది కరుణామయములైన చూపులు వారిపై ప్రసరించి ఇలా అన్నాడు 'ఓసియో! నువ్వు నాపుత్రుడవు! నీతో పట్టుకొచ్చిన పక్షుల పంజరాన్ని నావిగ్‌వాంద్వారందగ్గిర తగిలించు ఓసియో నీ హృదయాన్ని అర్థంచేసుకోలేక నిన్ను అవహేళనచేసినవా రందరినీ పక్షులుగా మార్చేశాను ఒక్క ఓవినీమాత్రం నీలోని అందాన్ని తెలుసుకోగలిగింది

'దూరంగా మెరిసే ఆ చిన్న నక్షత్రంమీద 'వాబెనో' అనే 'దుష్టశక్తి' ఒకడున్నాడు అసలు వాడే నిన్ను ముసలివాడ్నిగా మార్చేసింది! వాడి కాంతి మాత్రం నీమీద పడకుండా చూసుకో వాడి ఆయుధం, ఈ కాంతి ఒక్కటే దానితోనే అందరినీ బాధించగలడు'

ఓసియో 'సంధ్యాతార'మీదనే కొన్ని సంవత్సరాలు గడిపాడు వెండిపంజరం 'విగ్‌వామ్' ద్వారంవద్దనే ఉండిపోయింది ఒకరోజు ఒవినికి కొడుకు పుట్టాడు

ఓసియోకొడుకు కొంచెం పెద్దవాడయిన తరువాత అతను ఆడుకొనడానికి చిన్న విల్లంబులు చేసి ఇచ్చాడు వెండిపంజరంలోని పక్షుల్ని విడిచి వాటిని బాణాలతో కొట్టమన్నాడు పక్షులు అరుస్తూ పాటలు పాడుతూ ఎగరటం ప్రారంభించాయి ఓసియోకొడుకు ఒక పక్షిని గురిచూసి తనబాణంతో కొట్టాడు ఆ బాణం నేరుగా వెళ్ళి దానిగుండెల్లో గుచ్చుకొని అది కింద పడిపోయింది అమ్ము గుచ్చుకున్నచోట రక్తం కారి నేలమీదపడింది

దానితో ఆ పిల్లవాడు 'సంధ్యాతార'మీద నుంచి పడిపోయాడు ఆకాశంలోకి అంతులేకుండా రాలిపోయాడు అలా రాలిపోయి చివరకొక ద్వీపంమీద వాలాడు అతని వెంట వెండి కర్రలతో తుమ్మెదరెక్కలలాగ మెరిసే విగ్‌వామ్, అందులో ఒవిని ఓసియోలు, తక్కిన పక్షులూ అన్నీ నేలమీద వచ్చి పడ్డాయి ఒవినీ, ఓసియోలు వారి అందం పోగొట్టుకోలేదు పక్షులు మానవరూపం ధరించాయి కాని వారందరూ మరుగుజ్జులయిపోయారు

ఎప్పుడైనా వేసవికాలంలో వెన్నెలకాస్తున్నప్పుడు, 'సంధ్యాతారక' ఆకాశంలో తనవెలుగు నింపుతున్నసమయంలో వారంతా చేతులుకలిపి ఆ ద్వీపం కొండలమీద, సముద్రం ఒడ్డున ఇసుకమీదా నాట్యంచేసేవారు వారి విగ్‌వామ్ సాయంసమయాలలో ఇంకా స్నిగ్ధంగా కనిపిస్తూనే ఉంటుంది సంతోషంతోనిండిన వారి కంఠధ్వనులు చేపలుపట్టేవాళ్ళకి ఇంకా వినిపిస్తాయి నక్షత్రాలకాంతిలో వారి నృత్యం చూస్తారు ★



అబ్రహాం లింకన్ (టైప్‌రైటరుమీద వేసినది) —ఎం. నారాయణరావు (కాకినాడ)